నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
28 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం

## జర్నలిజాన్ని భ్రష్టు పట్టిస్తున్న జాదుగాళ్లు..



**నిర్వీర్యమవుతున్న పత్రికా విలువలు...**
**కనీస అర్హత లేకున్నా విలేకరుగా, జర్నలిస్టుగా దందాలు**
**అడ్డదారిలో అక్రిడేషన్ల కొనుగోలు**
**అర్హత ఉన్నా.. అందని ద్రాక్షగా మిగిలిన అక్రిడియేషన్‌లు**
**కనీసం పదవ తరగతి చదవని వారు సైతం విలేకరిగా చలామణి**
**నెలకింత కడితే... ఐడి కార్డు... దానితోటే బెదిరింపు వసూళ్లు**
**వీరిపై మీడియా సంస్థల నిఘా... శూన్యం**

**మునగాల,ఆగస్టు 27 (నినాదం న్యూస్):**
జర్నలిజం... నాలుగు అక్షరాల ఈ పదం చూడటానికి చిన్నగా ఉన్నా ప్రభావం రాజ్యాలను సైతం కూలగొట్టగలరు.. నాయకులను మార్చగలదు.... దోపిడీ వ్యవస్థను ప్రశ్నించే గొంతుకగా మారగలదు... మన దేశంలో సుమారు 1835 నుండి పత్రికారంగం అడుగులు మొదలయ్యాయి. ఆనాటి నుండి నేటి వరకు ఎందరో ప్రతిభావంతులైన మేధావులు జర్నలిజం అనే ఆయుధంతో స్వేచ్ఛ, స్వాతంత్రంకై పోరాటాలు చేసిన చరిత్ర జర్నలిస్టులకు ఉంది. ఇలాంటి గొప్ప రంగంలోకి కొన్ని పంట చేనును నాశనం చేసే చీడపురుగుల్లా... విలేఖరి/జర్నలిస్ట్ ముసుగులు వేసుకొని దందాలకు పాల్పడుతున్నారు. ఒకప్పుడు విలేకరులు అంటే పదుల సంఖ్యలో ఉండేవారు. కానీ ఇప్పుడు వందల సంఖ్యలోకి చేరింది. జీతం లేకుండా ఇంతమంది విలేకరులుగా సేవలందించడం గొప్ప విషయమే కానీ ఈ సేవల వెనుకున్న స్వార్థం... ఆంత ర్యం ఏంటి అనేది ప్రశ్న. లేని సమస్యని కూడా కొందరు విలేకరులు కల్పిత కథనాలు రాయడం.. తీరా ఆరా తీస్తే విలేకరులే చెప్పించారని కొన్ని సందర్భాల్లో బయటపడిన వాస్తవాలు లేకపోలేదు. పొట్టకూటికి చేసుకునే పనులలో సైతం జోక్యం చేసుకుని వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి అందిన కాడికి రాబందుల్లా దండుకుంటున్నారు కొంతమంది జర్నలిస్టుల ముసుగులో ఎర్న లిస్టులు... కొన్ని కొన్ని సందర్భాలలో వీరి ఆగడాలు అధికారులకు కొరకు రాని కోయల మారిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఉన్న సమస్యలతో శాతమతమవుతున్న తరుణంలో

డబ్బు కోసం ఉన్నవి లేనివి కలిపి వార్తా కథనాలుగా రాసి సదరు బాధితులను బ్లాక్ మెయిల్ చేసి... మరి నిలువు దోపిడీ చేస్తూ ప్రజల పాలిట తీవ్రవాదులుగా ప్రవర్తిస్తున్నారు... కొందరు జాదూ గాళ్లు... ఉన్నవారే సరిపోలేదంటూ ఉప్పల్ తప్పదుగా పుట్టుకొస్తున్న యూట్యూబ్ ఛానల్ వారి సిబ్బందికి ఐడి కార్డులు.... మంజూరు చేసి దొరికిన చోటల్లా దోచుకోవటం, విలేకరుల ముసుగులో దందాలు చేస్తూ ఒకవేళ ఎవరైనా ధైర్యంగా ముందుకు వచ్చి వీరి ఆగడాలను బయటకు చెప్పే సాహసం చేసినా బెదిరింపులకు పాల్పడుతూ నోరు నొక్కేస్తున్నారు. చోటా మోటా విలేకరులు ఒకప్పుడు విలేకరి అర్హత పొందాలంటే కనీస అర్హత పరీక్షలు... క్రమశిక్షణతో కూడిన శిక్షణలు ఉండేవి.. అందువల్ల అనుభవం ఉన్న జర్నలిస్టులు హుందాగా వ్యవహరించేవారు. నేటి తరంలో చేతిలో స్మార్ట్ ఫోన్, దిక్కు ముక్కు ఊరు పేరు లేని ఛానల్ లో ఐడి కార్డు తీసుకొని విలేకరుల మంటూ రోడ్లపై కాలర్లు ఎగరడం... ప్రస్తుతం పరిపాటయిపోయింది. సంస్థ యజమానులు, వ్యాపార యజమానులు, రేషన్ డీలర్లు, కాంట్రాక్టర్లు, సిండికేట్ వ్యాపారులు, అక్రమ మట్టి తీసుకురావాణా చేసేవారు పురుగుమందులు అమ్మేవాడు బెల్ట్ షాపు నిర్వహించేవారు చివరికి డిగ్రీ అర్హతలు లేని తదితరులు తమ తమ -మిగతా 2లో




## శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్**

**చేవెళ్ల ఆగస్టు 27( నినాదం న్యూస్):**
నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు పంబలి ప్రభాస్ బొజ్జి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గుర్తింపు లేకుండా అక్రమంగా నడుపుతున్న విద్యాసంస్థలను సిబిఐ, ఈడీలతో విచారణ జరిపించాలని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు ఆందోళన చేపట్టారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ముందు పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు పంబలి ప్రభాస్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ర్యాంకుల కోసం మార్కుల కోసం విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థ హాస్టల్లో గతంలో కుళ్ళిన కూరగాయలతో వండుతున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన తప్పుడు డాక్యుమెంట్స్‌తో అనుమతులు పొందాలని ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదు అని ఫైర్,గ్రౌండ్, అర్హతలు గల టీచర్స్, లేరని స్టాఫ్ అందరికీ పిఎఫ్ చెల్లించడం లేదని ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్‌ల పై విచారణ చేపట్టాలని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని పిడిఎస్‌యు ఎనిమిది మంది నాయకులపైన శ్రీ చైతన్య యాజమాన్యం పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. పోలీసులు అత్యుత్సాహం చూపకూడదని ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పిడిఎస్ యు నాయకులు న్యాలట అశోక్, మహేందర్, అశోక్, మురళి, బురాన్ అలీ, అజయ్, బబ్లు, రఘురామ్, తదితరులు ఉన్నారు.

## న్యాయం కోసం తల్లికూతుళ్ల ప్రదక్షిణలు

**– మనుమరాలు పిర్యాదుతో తాతపై కేసు నమోదు**

**భీమదేవరపల్లి ఆగస్టు 27 (నినాదం న్యూస్)**
తమకు న్యాయం చేయాలని తల్లికూతుళ్లు మండలం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్న ఎవరు కనికరించడం లేదని సిరికొండ మణెమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తంచేస్తుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన మణెమ్మ మీడియా మాట్లాడుతూ తన గోడు వెళ్లబోసుకుంది. బాధితు రాలు తెలిపిన వివరాల ప్రకారం... భర్త సిరికొండ సంపత్ గత కొన్నేండ్ల క్రితం మృతిచెందాడు. అప్పటి నుండి కూతురుతో కలిసి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంది. ఆమె భర్త ద్వారా కొంత భూమి వారసత్వంగా వచ్చింది. ఇంకా భర్త వాటాకు రావలసిన కొంత భూమి అత్తమామల పేరుపై మిగిలిపోయింది. ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేయాలని కొన్నేండ్లుగా అడుగుతూ వస్తున్నారు. కాగా మామ ఆయన మిగిలిన కొడుకులు కలిసి తనకు భర్త నుండి సంక్రమించిన భూమిని కూడా సాగు చేయనీయకుండా అడ్డుకుని గతంలో దాడిచేసి కొట్టారని వాపోయింది. ఇదే సమస్యపై చాలా కాలంగా పోరాటం చేస్తూ, తనను కొట్టిన వారిపై కేసు ఏమైందని తెలుసుకు నేందుకు పోలీస్ స్టేషన్ వెళ్లింది. ఈ క్రమంలో ములుకనూరు ఎస్ఐ సాయిబాబు మీకు రావలసిన భూమి మీ అత్తమామలతో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు ఆరోపించారు. అత్త పేరుపై ఉన్న భూమి పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడించి రిజిస్ట్రేషన్కు ఒప్పించారు. ఇదే క్రమంలో రూ. 50వేలకు తనఖాలో ఉన్న అత్త పాసుపుస్తకం తీసుకురావాలని నిబంధన పెట్టి డబ్బులు కట్టించారు. రిజిస్ట్రేషన్ చేయాలని అడిగితే తిరిగి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ దగ్గరకు వెళ్తే వారు రిజిస్ట్రేషన్ చేయకపోతే నేను ఏంచేయాలని అంటున్నారని వాపోయారు. మొదట సమస్యను పరిష్కరిస్తానని చెప్పి ఇప్పుడు మమ్మల్ని మధ్యలోనే వదిలేసారని అంటున్నారు. ఈ భూ వివాదంలో పొలం సాగుచేస్తుంటే తమపై దౌర్జన్యం చేసి తిట్టాడని సిరికొండ భూమయ్యపై మణెమ్మ కూతురు శ్రావణి ఈనెల 21న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కవిత బెయిల్ రావడంపై సంబరాలు

**అల్వాల్, ఆగస్టు 27(నినాదం న్యూస్) :**
టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎట్టకేలకు బెయిల్‌పై విడుదలైన కవిత దాదాపు 5 నెలలుగా జైల్లో ఉన్న కవితకు సుప్రీంకోర్టులో బెయిల్ ఇచ్చారు. ఈ శుభ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు అల్వాల్ గోల్నాక మీసేవ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పటాకులు కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్, సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయ, శేఖర్, శోభన్ బాబు, యాదగిరి గౌడ్, ఆరిఫ్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి మల్లారెడ్డి అక్రమ కట్టడాలపై హైడ్రా దృష్టి సారించాలి

**- యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 27 (నినాదం న్యూస్)**
మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అక్రమ కట్టడాలపై హైడ్రా దృష్టి సాధించి చెరువులు, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎం చంద్రకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి న హైడ్రాను స్వాగతిస్తున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. హైడ్రా చేపడుతున్న అక్రమ కట్టడాల కూల్చివేతపై అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తున్నారని, మాజీ మత్రి మల్లారెడ్డి అక్రమ కట్టడాల పై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించి అక్రమ కట్టడాలను కూల్చివేయాలని కోరారు. చెరువులు కుంటలు బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ ప్రాంతాలలో కళాశాలల, ఆసుపత్రుల భవనాల అక్రమ నిర్మాణం వల్ల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని చంద్రకాంత్ వాపోయారు. విద్యార్థులకు నష్టం



కలగకుండా ముందస్తు ప్రాణాలిక రూపొందించి విద్యార్థులకు న్యాయం చేయాలని, మాజీ మంత్రి మల్లారెడ్డిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకుండా ప్రతి ఒక్క విద్యార్థికి అండగా నిలబడి తగిన న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.

## దేవాలయ వార్షికోత్సవంలో కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్‌లోని సంజీవయ్య నగర్ కాలనీలోని శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం ఏడవ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలి

**- కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 27 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ బతుకమ్మ బండలో అధ్యక్షులు చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంను బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ పేద ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకొని అవసరమైన మం దులను శిబిరంలో ఉచితంగా అందజేస్తారని వాటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మోర్చా ఓబిసి ప్రచార కార్యదర్శి లకోజి మురళీకృష్ణ, వెంకట్, లక్ష్మణ్, శివప్ప, దేవేందర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రావి నారాయణ రెడ్డి నగర్‌లో రోడ్ల పనులు చేపట్టాలి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణ రెడ్డి నగర్‌లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు కావలసిన రోడ్లు అభివృద్ధి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి జోనల్ కమిషనర్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. రవి నారాయణ రెడ్డి నగర్ లో అవసరమైన ప్రాంతాలలో రోడ్లను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తూ వెంటనే అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 27 (నినాదం న్యూస్)**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కుత్బుల్లాపూర్ 131 డివిజన్ చెరుకుపల్లి కాలనీ పాపయ్య యాదవ్ నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. గీతా సారాంశాన్ని మానవాళికి అందించి, ధర్మం వైపు నిలబడాలని సూచించిన మహోన్నత పురుషుడు శ్రీకృష్ణుడని, గోపాలుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.



# జర్నలిజాన్ని భ్రష్టు పట్టిస్తున్న.... జాదూగాళ్ళు

(మొదటిపేజీ తరువాయి..)

వ్యవహారాలు బయటపడకుండా ఉండాలని జర్నలిస్ట్ విలేకరి అవతారం ఎత్తి తమ తమ కార్యక్రమాలను నిర్విగ్రామంగా కొనసాగిస్తున్నారు. నేటికీ కుప్పలు తెప్పలుగా పుట్టుకొస్తున్న పిడిఎఫ్ పేపర్లు, యూట్యూబ్ ఛానల్ 500, 1000, 2000 లకు తమ ఐడి కార్డులను జారీ చేసి జర్నలిజాన్ని అమ్ముకునే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. నైతిక విలువలు కలిగిన కొన్ని పత్రికలు ప్రజా శ్రేయస్సు కోసం, సమాజ హితం కోసం, సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నాయి. కానీ కొన్ని కొన్ని పత్రికలు డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయి.... ప్రస్తుతం అయితే కొందరు విలేకరులు అక్రమ సంపాదనని లక్ష్యంగా పెట్టుకొని జర్నలిజంలోకి అడుగులు వేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులను చూస్తే ఇట్టే చెప్పొచ్చు. పత్రికా స్వేచ్ఛను హరించే హక్కు లేదన్నది ముమ్మాటికి వాస్తవమే అయినప్పటికీ పత్రిక రంగంలో ఉన్న ప్రతి ఒక్కరూ విలువలు కోల్పోకుండా పనిచేయాలి నిజానికి అలా జరగడం లేదు. దారుణం, అవినీతులను ప్రశ్నించే హక్కు ఉన్న వీళ్లే మిన్నకుంటున్నారు. అక్రమార్కులతో చేతులు కలిపి జర్నలిజాన్ని కలుషితం చేయడంతో రోజురోజుకీ విలేకరులు అంటే సమాజంలో చిన్న చూపుతో పాటు, లోకువైపోయారు. మరికొందరైతే అక్రిడేషన్ కార్డులు అక్రమ మార్గంలో కొనుగోలు చేసి అదేదో మేం సాధించిన బ్రహ్మాస్త్రంగా భావించి విచ్చలవిడిగా దందాలు చేస్తూ అధికారులను సైతం బురిడీ కొట్టేస్తున్నారు. అసలు ఎటువంటి అర్హత లేని వారి చేతికి అక్రిడేషన్ కార్డులు అమ్ముకుంటున్న కొన్ని మీడియా సంస్థలకు వారు వాటిని ఎందుకు వాడుతున్నారు అనేది తెలుసా సదరు మీడియా సంస్థలు, ప్రతినిధులు కూడా ఇలాంటి వారిపై నిఘా ఏర్పాటు చేయలేకపోవడం వలన వీరి ఆగడాలు రోజురోజుకు శృతిమించి పోతున్నాయి. అర్హత ఉన్నవారికి దక్కని అక్రిడేషన్ కార్డులు అక్రమార్కులకు మాత్రం చాలా సులభంగా అందడం కొందరు సీనియర్ విలేకరులను బాధిస్తున్న విషయం. సంబంధిత శాఖల అధికారులు స్పందించి అసలు విలేకరులు ఎవరు ఎవరు నకిలీ విలేకరులు అనే నిజాన్ని సమాజానికి తెలియపరిస్తే నిజమైన జర్నలిజాన్ని కాపాడిన వారవుతారు అనేది నూటికి నూరు శాతం నిజం.

**వీరి ఆగడాలు కొన్ని...**

గ్రామాల్లో పైరవీలు, పోలీస్ స్టేషన్లో పైరవీలు, భూతగాదాలు, పంచాయతీల లో పెద్ద మనుషులు, అవినీతి రాజకీయ నాయకులకు వత్తాసుదారులు, మాట విని ముడుపులు ఇస్తే సరి.... లేకుంటే ఇబ్బందులకు గురిచేయడం అక్రమ వ్యాపారుల నుంచి నెల వారి మామూళ్ళు.... ప్రభుత్వ ఉద్యోగులను బెది రించటం ఇలా చెప్పుకుంటూ పోతే ఈ నకిలీ జర్నలిస్టు జాదూగాళ్లు.... పనితీరులు వర్ణనాతీతం.

**సమాధి అవుతున్నవిలువలు..**

మీడియా రంగంలో పలు రకాల ఫ్లాట్ ఫామ్స్ ద్వారా కొత్త కొత్త పేపర్లు, సరి కొత్త న్యూస్, యూట్యూబ్ ఛానల్స్ డిజిటల్ మీడియా వంటివి వచ్చాయి. రావటం హర్షించదగ్గ విషయమే.... కానీ కనీసం జర్నలిస్ట్ అంటే ఏమిటో.... అర్థం తెలియని వారు స్టేట్ బ్యూరోలు,సీఈఓ లు,స్టాఫ్ రిపోర్టర్స్,రీజనల్ కో-ఆర్డినేటర్స్ గా చలామణి అవుతూ.... మీడియా అంటే వీరే..! వీరి వల్ల జర్నలిజం మసకబారుతోంది. విలువలు కలిగిన జర్నలిజం ప్రస్తుతం ఈ సమాజంలో పెద్దగా లేదు. ఇక్కడ జర్నలిజం తప్పు అని చెప్పడం లేదు. కానీ ఈ రోజు జర్నలిజంలో విలువలు సమాధి కాబడ్డాయి. విలువలు కలిగిన జర్నలిస్ట్ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. జర్నలిజం అమ్మకం, కొనుగోలు విధానంలో జర్నలిజాన్ని బజారు సరుకుగా మార్చేశాయి కొన్ని అవినీతి శక్తులు. ఈ మధ్య ఏ ప్రాంతంలో చూసినా ఆ.. పత్రిక, ఈ.. చానల్, అంటూ ఏ విధమైన అర్హతలు లేని ప్రతి వాడు జర్నలిజంలో వివిధ స్థాయి హోదాలు చెప్పుకుంటూ మనుగడ కొనసాగిస్తున్నారు. అధికారులకు ఐడీ కార్డ్స్, లోగోలు చూపి.. హోదాలు చెప్పి మీడియా ముసుగులో అక్రమ వ్యహారాలు కొనసాగిస్తున్నారు. సెటిల్ మెంట్లు, రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు. జర్నలిజంలోకి వచ్చే ఇలాంటి వారిని ఏరి వేయకుంటే ఇప్పటికే ప్రమాదపు అంచుల్లో ఉన్న జర్నలిజం నడివీధిలో నగ్నంగా నిలుచుని సిగ్గుతో తలదించుకోవడం తప్ప చేసేది ఏమీ ఉండదు.

## శ్రీ లక్ష్మి సుదర్శన మహా యజ్ఞం



**అల్వాల్, ఆగస్టు 27 (నినాదం న్యూస్)**

లోక కళ్యాణం కోసం తలపెట్టిన శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం కోసం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో యజ్ఞం హోమ గుండాలను కోసం ఏర్పాటుచేసిన హోమగుండాలను పరిశీలించిన ఆలయ సిబ్బంది. శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం అట్టహాసంగా జరుపుకొనుటకుతగుఏర్పాట్లు చేస్తున్నామని, శ్రీవారి సన్నిధిలో జరుగు మహా యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ శ్రీ రాజా సంజయ్ గోపాల్ సైచైర్, కార్య నిర్వహణ అధికారి వీరేశం తెలిపారు. గురువారం 29- 8- 24 నుండి 31 -8 -24 శనివారం వరకు మూడు రోజులు యాగము నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సురేందర్, జి వెంకటరెడ్డి, రామచంద్రావు, ఆలయ అర్చకులు రఘు పంతులు ,శ్రీనివాస పంతులు, వంశీ పంతులు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**అల్వాల్, ఆగస్ట్, 26 (నినాదం న్యూస్)**

రాధాకృష్ణ మందిర్ టెంపుల్ అల్వాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్న ప్రసాద వితరణలో పాల్గొని విజయవంతం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్, కే రవి, రామ్ సింగ్, నాగ రాజు, నాగి, చంద్రమోహన్, టిల్లు, రవి, తదితరులు పాల్గొన్నారు.




## గోమాతను పూజిస్తే శ్రీకృష్ణుని పూజించినట్లే

**- ముడుంబై వెంకట రమణా చార్యులు**

**అల్వాల్, ఆగస్టు 27 (నినాదం న్యూస్)**



గోమాతకు హిందూ ధర్మంలో ఎంతో పవిత్రత ఉందని, గోమాతను పూజిస్తే శ్రీకృష్ణుని ఆరాధించినట్టేనని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు, అలంకార బ్రహ్మ ముడుంబై వెంకట రమణా చార్యులు అన్నారు. మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రాతః కాల ఆరాధన, అభిషేకం, స్వామివారికి విశేష అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయని కార్యనిర్వహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని గో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.గోమాతకు ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ గోమాత రక్షణ, సేవ, పూజ అత్యంత పుణ్యప్రదమని, ఆవులో సకల దేవతలూ కొలువై ఉంటాయన్నారు. శ్రీకృష్ణుడు గోవులపట్ల ప్రకటించిన అవ్యాజమైన ప్రేమ.. వంటివెన్నో ఇందుకు ఉదాహరణ, గోవులో లక్ష్మీ,గౌరీ, సరస్వతీ మాతలు కొలువై ఉంటారని, ముడుకోట్ల దేవతలు. చతుర్దశ పురాణాలు నిక్షిప్తమై ఉంటాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. పంచామృతాల్లో గోక్షీరం, నెయ్యి, పెరుగు గోవు నుంచి వచ్చేవేనని, వీటితో బాటు గోమూత్రం, గోమయం విశేష ప్రాధాన్యత కల్గినవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, వేణుగోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, భక్తులు జోగేష్ కుమార్, నాగరాజు, సత్యం, గణేష్(కన్న), రవీందర్, శ్రీనివాస చారి, దేవి, మాధవి, రేఖ, భాను, సూర్యకుమారి, అరుణ, రోషిణి, శ్రీదేవి, లలిత ,ప్రభాకర శర్మ, సునీత,వరద రాజ, తోరణాల సంజీవ్ కుమార్, శ్రీ చంద్రకళ, ఉడుత బాలమురళీకృష్ణ, రజిని,తదితర భక్తులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులతో పాటు భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

**వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**కోదాడ, ఆగస్టు, 27 (నినాదం న్యూస్)**

కోదాడలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కాలేజీ బాలురు హాస్టల్ ను కలెక్టర్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని ఆఫీస్ రూమ్, రికార్డులను, స్టోర్ రూమ్, కిరణా సామాగ్రి, కూరగాయలు పరిశీలించారు .మెనూ ప్రకారం ఈరోజు తయారుచేసిన కూరలు ఎగ్ కర్రీ, సాంబార్‌లను కలెక్టర్ పరిశీలించి రుచి చూశారు. అనంతరం హాస్టల్లోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. హాస్టల్ నందు ఉన్న విద్యార్థులలో ఇతర ప్రాంతాలు, జిల్లాల నుండి వచ్చినవిద్యార్థులు ఎందరూ ఉన్నారో ఆరా తీశారు. అనంతరం కాలేజీలో జరుగుతున్న ఉద్యోబోధన



గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. తరువాత జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కూరగాయ మొక్కలు, పూల మొక్కలను నాటాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ముందుగా కోర్టు నిర్మాణం కొరకు కేటాయించిన ఎన్ఎస్‌పి ల్యాండ్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ తాసిల్దార్ సూరయ్య డిప్యూటీ తాసిల్దార్ మాషా నాయక్ సర్వేయర్ నాగార్జున బీసీ హాస్టల్ వార్డెన్ సైదులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్లను తనిఖీ చేసిన డిపిఓ

**భీమదేవరపల్లి ఆగస్టు 27(నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వసతి గృహాలను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లో సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్, గట్ల నర్సింగాపూర్ లోని ఎస్సి హాస్టల్, వంగరలోని ఎస్సి, ఎస్టి హాస్టల్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యతను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి గృహ పరిసరాల్లో పారిశుధ్యం, మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా మండల స్థాయి అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని



శ్రద్ధగా చదవాలని సూచించారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో ఏఎన్ఎం లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపల్ బండి కుమార్ డిపిఓ దృష్టికి తీసుకెళ్లారు. హాస్టల్లో వెంటనే ఏఎన్ఎం ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, గుడి కందుల మధు, వినయ్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శివప్రసాద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 27 (నినాదం న్యూస్) :**

జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా డా.కె.శివప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.నాగమోహన్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధికారులు, సిబ్బంది ఆయనకు




పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ కావడంతో ఆమె స్థానంలో సైకియాట్రిక్ ప్రొఫెసర్ శివప్రసాద్ ను ప్రిన్సిపాల్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెల్సిందే.

## 29న జాబ్ మేళా

**మంచిర్యాల టౌన్ ఆగష్టు 27 (నినాదం న్యూస్ )**

జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ. టి. ఐ. కళాశాలలో ఈనెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రైవేట్ కంపెనీల యందు ఉద్యోగం కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ కంపెనీలో ఫార్మాసిస్ట్ (30), ట్రైనింగ్ ఫార్మాసిస్ట్ (20), ఫార్మసీ అసిస్టెంట్ (20), రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ (20) పోస్టులు ఉన్నాయని, 18-35 సంవత్సరాల వయసు నుండి, ఇంటర్ / డిగ్రీ / డి ఫార్మసీ / బి ఫార్మసీ విద్యార్హత కలిగిన స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎం. ఎన్. సి. బ్యాంక్ లో రిలేషన్షిప్ మేనేజర్ (30) పోస్టులు ఉన్నాయని, ఏదేని డిగ్రీ అర్హత కలిగి, 18-26 సంవత్సరాల వయసు ఉండి డిగ్రీ చదువుతున్న విద్యార్థులు స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. వివరాలకు 9110368501, 9963452486 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

**బెల్లంపల్లి ఆగస్టు 27 (నినాదం న్యూస్)**

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు



తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోని పలువురు గర్భిణీలు,బాలింతలు,ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్టు ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం,అన్నదానంతో తృప్తి పరుద్దాం అనే నినాదంతో సేవే లక్ష్యం,సేవే మార్గంతో ట్రస్టు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు త్రవిద్య,శ్రవిద్య, త్రయాక్షర్,జెరిపోతుల చంద్రకళ,డి మధుకర్,ఇగురపు భాస్కర్,కాడపాక మహేందర్,కట్ట కిషోర్,బొజ్జపల్లి మహేందర్,పోతురాజుల తిరుపతి,కోదాటి మల్లేష్,వినయ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి ఆగస్టు 27 (నినాదం న్యూస్)**

జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమాన్న ఏప్రిల్ 13 2021ఉగాది పర్వదినం



రోజున ప్రారంబించామని తెలిపారు.దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంగళవారం 274వ సారి దాతల కోరిక మేరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని గుప్తదాత యాచకులకి,నిరుపేదలు,కూలీలు,చిరువ్యాపారులు,బాటసారులకు ఒక పూట ఆకలి తీర్చేందుకు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు దాతలు ముందుకు రావాలని,అదేవిధంగా సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్,గౌరవ సలహాదారులు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు బియ్యాల గణేష్,బియ్యాల అంజయ్య,చిప్ప సురేష్,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ, జడ్.పి.టి.సిపై ఫిర్యాదు

**మునగాల,ఆగస్టు 27(నినాదం న్యూస్):**



మునగాల మండల కేంద్రంలో గతంలో ఎంపీపీ పదవిలో, జడ్పిటిసి పదవిలో కొనసాగిన నల్లపాటి ప్రమీలపై మునగాల మండల కేంద్రానికి చెందిన రాయల కృష్ణ స్థానిక ఎంపీడీవోకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం రాయల కృష్ణ నినాదం న్యూస్‌తో మాట్లాడుతూ గతంలో ఎంపీపీగా, 2024లో కొంతవరకు జడ్పిటిసి గా కొనసాగి కోర్టు తీర్పు ద్వారా అనర్హురాలిగా తీర్పు వెలువడంతో.... పదవి కోల్పోయిన నల్లపాటి ప్రమీల... అనేక అవినీతి అక్రమాలకు పాల్పడంతో పాటు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలోకి తొక్కి అక్రమ మార్గంలో ఎంపీపీగా, జడ్పిటిసిగా కొనసాగిందని.... ఆమె ఎంపీపీగా పదవీకాలంలో ఉన్న వ్యవధిలో ఆమె ద్వారా, మునగాల మండలానికి వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలు ప్రజలకు తెలపాలనే ఉద్దేశంతో ఈరోజు స్థానిక ఎంపీటీవోకు దరఖాస్తు తో కూడిన ఫిర్యాదును ఇవ్వటం జరిగిందని అలాగే అవినీతి మార్గంలో పదవిని చేపట్టి.... కోర్టు తీర్పుతో పదవిని కోల్పోయిన నల్లపాటి ప్రమీల... ఆమె పదవీకాలంలో ఎంపీపీగా, జడ్పిటిసిగా తీసుకున్న ప్రభుత్వ వేతనాన్ని తిరిగి ప్రభుత్వానికి జమ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## గురుకుల కళాశాలలో అగ్రికల్చర్ కోర్సులు ప్రవేశపెట్టాలి

**భీమదేవరపల్లి ఆగస్టు 27 (నినాదం న్యూస్)**

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎస్సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నివాసంలో ప్రీతంని మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్



గురుకుల డిగ్రీ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వచ్చే విద్యా సంవత్సరంలో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో మహాత్మ జ్యోతిరావు పూలే డిగ్రీ కాలేజీలలో బిఎస్సి అగ్రికల్చర్ కోర్సులను అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్ మేకల చేరాలు దళిత సంఘం నాయకులు దెబ్బేట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన కేసులో యువకుడు రిమాండ్

**భీమదేవరపల్లి ఆగస్టు 27 (నినాదం న్యూస్)**

యువతిని ప్రేమించి సహజీవనం చేసి తప్పించుకుని తిరుగుతున్న యువకున్ని పట్టుకుని అరెస్టుచేసిన పోలీసులు రిమాండ్కు తరలించారు. ములుకనూరు ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు.. ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా సీతా నగరం మండలం చిన్న కొండెపూడికి చెందిన చిడిపి చంద్రకళను హనుమకొండ భీమ దేవరపల్లి మండలం ములుకనూరు గ్రామానికి చెందిన బొల్లంపెల్లి రంజిత్ ప్రేమపెళ్లి పేరుతో సహజీవనం చేసాడు. తనను ప్రేమించి మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న యువకునిపై చంద్రకళ ఈనెల 20న పోలీసులకు పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి యువకుడు రంజిత్ను ఈ నెల 26 ఆరెస్టు చేసారు. కోర్టు ముందు హాజరుపరుచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కోదాడ,ఆగస్టు 27(నినాదం న్యూస్):**

అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు కారంగుల అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని అంజన్ గౌడ్ స్వగృహం వద్ద కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల వీరయ్య గౌడ్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు గుండు వేలాద్రి గౌడ్, గౌడ సంఘం నాయకులు గుండు సురేష్, ఉయ్యాల వీరయ్య గౌడ్, ఉయ్యాల సాయి గౌడ్, సురగాని వెంకటేష్ సురగాని భాస్కర్ పాల్గొన్నారు.

